TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana




తెలంగాణ జిల్లాలు   బుధవారం: 23-04-2025   వెల: 1, పేజీలు: 4,

### భూ భారతి చట్టంతో భూమి హక్కులు భద్రంతో పాటు

# భూ సమస్యలకు సత్వర పరిష్కారం







చిట్యాల ఏప్రిల్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)

భూ భారతి చట్టంతో భూమి హక్కులు భద్రంతో పాటు భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మంగళవారం రోజున చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి చట్టం అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ముందస్తుగా భూ భారతి చట్టం అమలు, అందులోని అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ధరణి స్థానంలో తెచ్చిన భూ భారతి చట్టం రికార్డులలో తప్పులు సవరణకు అవకాశం ఉందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. దరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని సివిల్ కోర్ట్ కు వెళ్లాల్సి ఉండటం వల్ల 10 సంవత్సరాలు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు కూడస్ ఏమి చేయలేకపోయారని, రెవెన్యూ వ్యవస్థకు తీరని కళంకం తెచ్చారని ఆనాడు రైతులు అధికారులపై పెట్రోల్ పోసిన ఘటనలు జరిగాయని అన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో అధికారంలోకి రాగానే రైతుల సమస్యలు పరిష్కారానికి సులభమైన చట్టాన్ని తెస్తామని ప్రకటించారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఈ నెల 14 డా. బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున చట్టాన్ని ప్రారంభించామని తెలిపారు. భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడం, వారి నుండి సలహాలు, సూచనలు తీసుకుని చట్టంలో క్రోడీకరించాల్సి క్రోడికరించుటకు జిల్లాలో భూ భారతి చట్టంపై పెద్ద ఎత్తున అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో మన జిల్లాలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి భూ భారతి చట్టంపై ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు తెలిపారు. జూన్ 2 వ తేది నుండి చట్టం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించి ప్రభుత్వం ఇచ్చే అన్ని రాయితీలు, బ్యాంక్ రుణాలు అందించనున్నట్లు తెలిపారు. భూమి ఉన్న ప్రతిఒక్కరికి హక్కులు కల్పిస్తామని అవినీతి రహిత సేవలు అందిస్తామని, ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా సేవలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. భూ భారతి చట్టంపై ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని, ఇందుకోసం భూ భారతి సమాచార కరపత్రాలు ప్రతి ఇంటికి అందించనున్నట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేసి రైతులకు చట్టంపై అవగహన కల్పించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.భూ భారతి చట్టంతో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక. మార్పుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దరణిలో రూల్స్ ఫ్రేమ్ చేయలేదని కానీ భూ భారతి చట్టంలో రూల్స్ ఫ్రేమ్ చేసారని తెలిపారు. చట్టంలోని అంశాలు ప్రజలకు తెలియాలనే ఉద్దేశ్యంతో మండలస్థాయిలో భూ భారతి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. దరణిలో క్షేత్రస్థాయిలో విచారణకు అవకాశం లేదని, ఈ చట్టంలో విచారణకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. మనిషికి ఆధార్ ఎలా ఉందో భూమికి భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. భూదార్ జారీ వల్ల అన్ని రికార్డులు పకడ్బందీగా భద్రపరచడం జరుగుతుందని అన్నారు. సాదా బైనామా పెద్ద సమస్య అని జూన్ 2, 2014 ముందు కొనుగోలు చేసి సాగులో ఉన్న వారిని ప్రామాణికంగా తీసుకుని మీ సేవ ద్వారా ఆన్లైన్ చేసిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరణిలో 33 మాడ్యుల్స్ ఉన్నాయని కానీ దరణిలో 6 మాడ్యుల్స్ మాత్రమే ఉన్నాయని, చాలా సులభంగా భూ సమస్యలు పరిష్కారం కొరకు ఈ చట్టం ఉపయోగ పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, తహసీల్దార్ హేమ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రాథమిక విద్యనే పునాది

### ఘనంగా వెంపటి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

తుంగతుర్తి :ఏప్రిల్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు గట్టి పునాదియే ప్రాథమిక విద్య అని వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరీ వెంకట్రామ నరసమ్మ అన్నారు.మండల పరిధిలోని వెంపటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో వార్షికోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వేడుకల్లో విద్యార్థినీ, విద్యార్థులు దేశభక్తి ,జానపద పాటలకు, నృత్య ప్రదర్శన చేసి అలవరించారు. నాటి మహనీయుల చారిత్రక పాత్రలను ఏకపాత్రాభినయం ద్వారా పోషించి ఆలోచింపజేశారు. అలాగే సోది చెబుతాం,మాయల మాంత్రికుడు, ప్లాస్టిక్ భూతం, చాకలి ఐలమ్మ వంటి.. నాటికలను అద్భుతంగా ప్రదర్శించి ఆశ్చర్యపరిచారు,అలరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో, ఉచిత దుస్తులు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని, నాణ్యమైన విద్య అందుతుందని, దానికోసం ప్రత్యేక కృషి చేస్తున్నామని అన్నారు. ఉన్నత అర్హతలు గల ఉపాధ్యాయులు పాఠశాలలో బోధిస్తున్నారని, వివిధ రకాల ప్రవేశ పరీక్షలకు తరగతుల వారిగా తర్ఫీదునిస్తున్నామని తెలిపారు . ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో విద్యార్థిని విద్యార్థు క్రీడా పాఠశాల,గురుకుల,సైనిక పాఠశాల, ఆదర్శ పాఠశాలలో సీట్లు సాధిస్తున్నారని అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.క్రమశిక్షణతో రాణించి పాఠశాల పేరు ప్రఖ్యాతలను రాష్ట్రస్థాయిలో ఇనుమడింప చేయాలని,విద్య, క్రీడలు,ఇతర రంగాలలో రాణిస్తేనే గుర్తింపు లభిస్తుందని పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటో లను, షీల్డ్ లను బహూకరించి ఆశీర్వదించారు. పాఠశాలలో ఉపాధ్యాయుడు మల్లెపాక రవీందర్ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన నాటికలకు,పాటలకు కొరియోగ్రఫీ చేసినందుకు గాను ప్రధానోపాధ్యాయురాలు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి ఆయన కృషిని కొనియాడారు.ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో ఉపాధ్యాయుడు మల్లెపాక రవీందర్ వేసిన తూర్పు కొండల సూర్యుడు అనే జానపద నృత్యం ఎంతగానో ఆకర్షించింది.ఈ వార్షికోత్సవ వేడుకలకు ఆర్థికంగా సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య,మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, బండారు భవాని, నిమ్మనబోయిన నవీన, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, మాలోతు కృష్ణ, గుండ్ల ఆంజనేయులు, వాలంటీర్లు శీలోజు రమాదేవి అబ్బగాని మంజుల పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

తుంగతుర్తి:ఏప్రిల్ 22(తెలంగాణ వాణి ప్రతినిధి)

ఈనెల 27వ తేదీన వరంగల్ లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలి వెళ్లి విజయవంతం చేద్దామని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకుల మోసపూరిత హామీలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగింది కానీ... 18 నెలల కాల వ్యవధిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకాన్ని మూటకట్టుకోవడం జరిగిందనారు. రాబోవు స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందాం అని అన్నారు. వరంగల్ లో జరిగే రజతోత్సవ సభలో కెసిఆర్ ని చూడడానికి అతని మాటలు వినడానికి ప్రతి ఒక్కరూ రావడానికి సిద్ధంగా ఉన్నారని, మనమందరం కూడా లక్షలాదిమందిని వరంగల్ సభకు తరలించే విధంగా చూడాలని ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, దొంగరి శ్రీనివాస్,గుండగానీ దుర్గయ్య, బిఆర్ఎస్ కార్మిక విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు గౌడిచర్ల సత్యనారాయణ,గోపగాని శ్రీనివాస్, గాజుల యాదగిరి తో పాటు అన్ని గ్రామాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేయండి

### మాజీ హెూం మంత్రి మహమూద్ అలీ



తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, (ఏప్రిల్ 22) :

ఎల్కతుర్తి లో బి ఆర్ ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని,25 సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంలో సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో భాగంగా రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని మాజీ హెూం మంత్రి మహమ్మద్ అలీ అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు నయీామ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ హెూం మంత్రి మహముద్ అలీ మాట్లాడుతూ 2001లో పార్టీని స్థాపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినటువంటి పార్టీగా బి ఆర్ ఎస్ చరిత్రలో నిలిచిపోతుందని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కీలక భూమిక పోషించినటువంటి కెసిఆర్ లో ప్రజలు జీవితాంతం గుర్తుంచుకుంటారని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చచ్చుడో...తెలంగాణ వచ్చుడో.. అనే నిదానంతో దీక్ష భూని తెలంగాణ సాధించారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో తీసుకెళ్లినటువంటి ఘనత కేసిఆర్ కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చలో వరంగల్ ఉర్దూ పోస్టర్ ను ఆవిష్కరించారు. మైనారిటీ నాయకులంతా గజమాలతో మహముద్ ఆలీని సత్కరించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మసూద్, ఇస్మాయిల్, జుబేర్ ,ఖలీల్, తస్లీమ్ కానమ్, ఇక్బాల్, రెహనా, తౌశిక్, గౌస్, సర్దార్ అలీ,అబ్దుల్లా ఖాన్,జహంగీర్, సందానితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం అవగాహన సదస్సు



నర్సంపేట నియోజకవర్గంఖానాపూర్ మండలం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్యశారద ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ధరణి పేరుతో గత పాలకులు గ్రామాల్లో విచ్చలవిడి చేశారని అన్నారు.లి వందల ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. చిన్న చిన్న పేరు మార్పులకు కూడా తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారం లేకుండా చేసి జిల్లా కలెక్టర్ వద్ద అధికారాలను కేంద్రీకృతం చేసి సమస్యలను మరింత క్లిష్టతరం చేశారు. భూ భారతి చట్టం ద్వారా అధికారాలను తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారాలను అప్పగించారు. పెండింగ్ లో ఉన్న సాధాబైనామా లను క్లియర్ చేయాలని భూ భారతి చట్టంలో పేర్కొన్నారన్నారు భూ భారతి చట్టం ద్వారా వారసత్వ హక్కుల్ని దరఖాస్తులను నెల రోజులలో పూర్తి చేయాలని చట్టంలో చేర్చామన్నారు ధరణి పేరుతో గ్రామాల్లో భూ రికార్డులు లేకుండా చేశారు.భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులను నిర్వహించడం ద్వారా ఎవరైనా ప్రభుత్వ భూములకు అక్రమంగా పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో పొందుపరిచామని అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి గారు, ఆర్డీవో ఉమారాణి గారు, నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్.ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి. ఓబీసీ సెల్ అధ్యక్షులు వల్లే శ్రీనివాస్ అన్ని గ్రామాల అధ్యక్షులు యూత్ నాయకులు పాల్గొన్నారు

## కాజీపేట రైల్వే జంక్షన్ నుండి విజయవాడకు నాలుగు క్రూ లింకుల తరలింపు




హనుమకొండ ఏప్రిల్ 22 (తెలంగాణవాణి ప్రతినిధి)

కాజీపేట రైల్వే జంక్షన్ క్రూ డిపో కేంద్రంగా పనిచేస్తున్న నాలుగు లింకులను విజయవాడకు తరలించేందుకు రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే యూనియన్ నాయకులు తెలిపారు. గతంలో కృష్ణ, కోణార్క్, ఎల్టిటి గౌతమి ఎక్స్ప్రెస్ ల లింకులు కాజీపేట రైల్వే క్రూ కేంద్రంగా పనిచేశాయి. కాజీపేటకు చెందిన క్రూ విజయవాడ నుంచి సికింద్రాబాద్ నుండి విజయవాడ మధ్య విధులను నిర్వహించేవి కాగా రైల్వే అధికారులు ఈ నాలుగు లింకులను విజయవాడకు తరలించడంతోపాటుగా మంగళవారం నుంచి విజయవాడ రైల్వే డివిజన్ కు చెందిన కృ లోకో పైలట్లు విధులు నిర్వహించే చర్యల చార్ట్ ప్రిపేర్ చేసినట్టు లోకో పైలట్లు తెలిపారు.

## సస్పెండ్ చేయించాడు అనే ఆక్రోషంతో యువకుడి హత్య:!

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.!

హనుమకొండ ఏప్రిల్ 22 (తెలంగాణ వాణి టౌన్)

తన బంధువుతో అక్రమ సంబంధం కోనసాగిస్తున్నాడని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి కానిస్టేబుళ్ సస్పెండ్కు కారణమైన సాయి ప్రకాశ్ అనే యువకుడుని దారుణంగా హత్య చేసిన కానిస్టేబుల్తో సహ ఐదుగురిని అరెస్టు చేసిన హన్మకొండ పోలీసులు. వీరి నుండి పోలీసులు నిందితులు వినియోగించిన ఒక కారు, రెండు ఆటోలు, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఎయిర్ పిస్తోల్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రస్తుతం ములుగు వెంటాపురం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాషబోయిన శ్రీనివాస్, చింతగట్టు,హన్మకొండ జిల్లా,. దేవిలీ సాయి, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ . ఆలోత్ అరుణ్కుమార్ ఆలియాస్ పండు, హన్మకొండ, సబావత్ అఖిల్ నాయక్, హన్మకొండ, రాజు, హన్మకొండ, చింతం నిర్మల, వెంటాపురం (వాజేడు), ములుగు జిల్లాకు చేందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ నెల 15వ తారీకున రాత్రి 11 గంటల నుండి ములుగు జిల్లా, వెంటాపురం(వాజేడు) ప్రాంతానికి చెందిన చిడెం సాయి ప్రకాశ్ (మృతుడు) హన్మకొండ అదృష్యమైనట్లుగా వచ్చిన ఫిర్యాదుపై హన్మకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా అదృష్యమైన యువకుడి బంధువులు ఇచ్చిన సమచారంతో పోలీసులు గతంలో మృతుడితో మనస్పర్థలు వున్న ములుగు వెంకటాపురం కానిస్టేబుల్ శ్రీనివాస్పై అనుమానం వ్యక్తం చేయడంతో, పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని పోలీసులు నిందితుల్లో ఒకడ్కెన దేవిలీ సాయిని హన్మకొండ బస్తాండ్లో అదుపులో తీసుకోని విచారించగా, మిగితా నిందితులు అందరు వరంగల్ కోర్టు వెనుక భాగంలో అటోలో వున్నట్లుగా ఇచ్చిన సమాచారంతో మరో నలుగురు నిందితులను అరెస్టు చేయగా, మహిళా నిందితురాలు నిర్మలను హన్మకొండ బస్టాండ్లో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా. ప్రధాన నిందితుడ్కెన కానిస్టేబుల్ శ్రీనివాస్ 2009 హైదరాబాద్లో కానిస్టేబుల్గా ఎంపికై పరస్పర బదిలీల్లో నిందితుడు హన్మకొండ బదిలీ అయినాడు. మరికొద్ది రోజులకు 317 జి.ఓ ప్రకారం మరోమారు శ్రీనివాస్ ములుగు జిల్లాకు వాజేడ్ వెంకటాపురం పోలీస్ స్టేషన్ బదిలీ అయినాడు. నిందితుడు ఈ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే సమయంలో ఇదే ప్రాంతంలో నివసించే మరో నిందితురాలు నిర్మలతో పరిచయం ఏర్పడిరది. ఈ పరిచయం కాస్తా ఆక్రమ సంబంధంగా మారటంతో నిందితురాలి బంధువు వరసకు కొడుకైన మృతుడు సాయి ప్రకాశ్తో పాటు నిందితురాలి భర్త మరియు అమె బంధువులు కానిస్టేబుల్ శ్రీనివాస్ వ్యవహారంపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పోలీస్ అధికారులు కానిస్టేబుల్ శ్రీనివాస్ను సస్పెండ్ చేసారు. కొద్ది కాలం అనంతరం ప్రధాన నిందితుడు శ్రీనివాస్ తిరిగి గత ఏడాది డిసెంబర్ మాసంలో విధుల్లో చేరాడు. తనపై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి సస్పెండ్ కారణమైన మృతుడి సాయి ప్రకాశ్పై కక్ష్య పెంచుకున్నా నిందితుడు శ్రీనివాస్ తగిన సమయం కోసం ఎదురు చూసాడు. ఈ నెల 15వ తేదిన నిందితురాలు నిర్మల తన మామాగారికి ఆరోగ్య పరీక్షలకై తన భర్తతో పాటు, సాయి ప్రకాశ్తో కలిసి హన్మకొండకు కారులో వచ్చినట్లుగా నిందితుడు శ్రీనివాస్ కు ఫోన్ ద్వారా నిందితురాలు నిర్మల సమాచారం ఇవ్వడంతో, వెంటనే నిందితుడు శ్రీనివాస్ మిగితా నిందితులతో కల్సి అదే రోజు రాత్రి మృతుడు సాయి ప్రకాశ్ ఒంటరీగా ప్రయానిస్తున్న కారును ఆటో వెంబడిస్తూ సుమారు రాత్రి 11.30 సమయంలో నిందితులు గోపాల్పూర్ క్రాస్ రొడ్ వద్ద వున్న బేబి సైనిక్ స్కూల్ వద్ద నిందితులు కారు అడ్డగించి నిందితులు కారులో ఎక్కి కారును నడుపుతూ మృతుడు సాయి ప్రకాశ్ నుతీవ్రంగా కొట్టుకుంటూ హసన్పర్తి శివారు ప్రాంతంలో కారు అపి మృతుడు సాయి ప్రకాశ్ను నిందితులు శాలువతో గొంతుని బిగించి దారుణంగా హత్య చేసారు. హత్య అనంతరం నిందితులు మృతుడి కారులోనే హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెడు గడ్డ తండా గ్రామ శివారులోని ఓ బావిలో మృతుడి మృతదేహాన్ని పడవేసి నిందితులు తిరిగి వేలేరు మీదుగా హన్మకొండ ఏషియన్ మాల్ ప్రాంతంలో కార్ను పార్క్ చేసినట్లుగా నిందితులు పోలీసుల విచారణలో వెల్లడించారు.మరుసటి రోజున మృతుడి మృతదేహాన్ని గుర్తించి జిల్లెడు గడ్డ తండా గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో అనుమానస్పద మరణించిన వ్యక్తిగా హుస్నాబాద్ పోలీసులు కేసును నమోదు చేసుకున్నారు



# కేబుల్ వైర్ల దొంగలు అరెస్టు కేసు నమోదు:

తిప్పర్తి ఏప్రిల్ 22, (తెలంగాణ వాణి ప్రతినిధి)

తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పగటిపూట కేబుల్ వైర్ల దొంగిలించిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 53,800 విలువగల కేబుల్ వైరు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు. వారు మాట్లాడుతూ.. ఈనెల 22న మండలంలోని పెద్ద సూరారం గ్రామానికి చెందిన కోట్ల జలంధర్ రెడ్డి రైతు పొలంలో 160 మీటర్ల కేబుల్ వైర్ రూ.26,000 రూపాయల విలువగల వైర్లు దొంగిలించినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈనెల 22న జాతీయ రహదారి 565 పోలీసులు తనిఖీలు చేస్తుండగా ద్విచక్ర వాహనంపై కనిపించిన అన్నపురి రవి, రాంనగర్, నల్గొండ జిల్లా, శిగా ఉపేందర్, చందుపట్ల, సూర్యపేట జిల్లా కు చెందిన ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని కస్టడీలోకి తీసుకొని విచారించారు. మండలంలోని రాయినిగూడెం, తిప్పలమ్మ గూడెం గ్రామాల్లో సుమారు 360 మీటర్ల కేబుల్ వైర్ రూ. 53,800 రూపాయల విలువగల వైర్లను దొంగిలించినట్లు విచారణ ఒప్పుకున్నారు. దొంగిలించిన వైర్ ను నల్లగొండ పట్టణానికి చెందిన వల్లబ్దాసు ఎల్లయ్యకు విక్రయించినట్లు తెలిపారు. ఎల్లయ్య పరార్ లో ఉన్నారని తెలిపారు. రైతులు తమ పంట పొలాల్లో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తుల కదలికలు సమాచారాన్ని వెంటనే పోలీస్ స్టేషన్ కు అందించాలని రైతులు సీసీ కెమెరాలు ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సాయి ప్రశాంత్ సూచించారు.

# స్టేట్ ర్యాంక్ లో సత్తాచాటిన ఎన్ఆర్ఎస్ కళాశాల

కోదాడ : ఏప్రిల్ 22

(తెలంగాణ వాణి ప్రతినిది)



మొదటి బ్యాచ్ లోనే స్టేట్ ర్యాంక్ లో ఎన్ఆర్ఎస్ కళాశాల ఇంటర్మీడియట్ జూనియర్ ఫలితాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో కొమ్మినేని సంతోష్, పీ.అమృత, సుదా వర్షిణి లు 470 మార్కులకు 468 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. అదే కళాశాల ఎల్.రక్షిత, శరణ్య లు 467 లు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించారు. అదే విధంగా కాలేజ్ కు చెందిన హర్షిత, ప్రాచీ లు 465, యశశ్విని, సౌజన్య, జస్వంత్ లు 464, బీ. గణేష్ 463, దీక్షిత 462, సింధు శ్రీ , శ్రీజిత 461, ప్రలేక్య 460 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. అదే విధంగా ఇంటర్ సెకండ్ ఇయర్ ఎం పీ సీ విభాగంలో కే. గాయత్రి 988, ప్రవల్లిక రెడ్డి లు 987 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి లో ర్యాంకులు సాధించారు. బైపీసీ విభాగంలో పీ. పల్లవి 986 సాధించి స్టేట్ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ యర్రమాసు మనోహర్ రెడ్డి, కరెస్పాడెంట్ వేణుగోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య లు మాట్లాడుతూ. తమ కాలేజ్ స్థాపించిన రెండు సంవత్సరాలలోనే ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారన్నారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యంతో పాటు వైస్ ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ జీ వీ, క్యాంపస్ ఇన్చార్జి పీ ఎన్ఆర్, లెక్చరర్లు, సిబ్బంది అధ్యాపకులు అభినందించారు.

# స్టేట్ ర్యాంకు తో సంచలనం సృష్టించిన రేస్ కళాశాల.



కోదాడ: ఏప్రిల్ 22 (తెలంగాణ వాణి ప్రతినిది)

మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ సత్తా చాటారు. కళాశాలకు చెందిన వంగవేటి అక్షయ హెచ్. నంబర్ (2552107410) ఎంపీసీ ప్రథమ సంవత్సరం నందు 470 మార్కులకు గాను 468 మార్కులతో రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించింది. చిత్తార చరణ్ శ్రీ తేజ ,జీడిమెట్ల లేఖనా రెడ్డి, ముక్క చరణ్ సాయి గౌడ్ లు 467 మార్కులు సాధించి రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. రెడ్డిమల్ల భార్గవి 466, మారెడ్డి మణిదీప రెడ్డి 465, మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపిసి విభాగం నందు ఉప్పెల్లి అలేఖ్య 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించారు. షేక్ సుహానా 432 మార్కులు రాష్ట్రస్థాయిలో సాధించారు. సీనియర్ ఎంపీసీ విభాగం నందు ఈగోటి సన్నీ 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి రాష్ట్రంలో ద్వితీయ ర్యాంకు సాధించింది. జనగం తేజస్వి 991 కట్టమూరి కీర్తన 990 మార్కులు సాధించగా సీనియర్ బైపిసి విభాగంలో పారెల్లి వర్షిత 975 దేవారం కీర్తన రెడ్డి 974 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కృషి చేసిన ఉపాధ్యాయులను అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయి మెయిన్స్ ఫలితాలలో ఇంటర్ ఫలితాలలో అత్యంత ర్యాంకులు మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. రానున్న జేఈఈ అడ్వాన్స్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఎంసెట్ ఎఫ్ సెట్ ఫలితాలలో విద్యార్థులు ముందంజలో ఉంటారని ఆమె తెలిపారు. అనంతరం కళాశాల యజమాన్యం కోదాడ పట్టణంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాలుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ కు ప్రచార అనుమతులు ఇవ్వండి



తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, (ఏప్రిల్ 22 ) : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న భారత రాష్ట్ర సమితి నిర్వహించనున్న రజతోత్సవ సభకు సంబంధించి వరంగల్ పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో నగరంలో ఏర్పాటు చేయనున్న ప్రచార ఫ్లెక్సీలు ,పార్టీ జెండాల కోసం అనుమతి కోరుతూ బీ ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు మంగళవారం రోజున గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. పార్టీకి సంబంధించిన వాల్ రైటింగ్స్, స్టిక్కర్లు, బంటింగ్స్, ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ సభ పూర్తయ్యే వరకు తొలగించకూడదని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు.కార్పోరేటర్ల విజ్ఞప్తికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు.కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# ప్రపంచ ధరిత్రి దినోత్సవ వేడుకలు



చౌటుప్పల్, ఏప్రిల్ 22( తెలంగాణ వాణి ప్రతినిది)

చౌటుప్పల మండల పరిధిలోని పంతంగి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సామాజిక కార్యకర్త చినుకని యువరాజు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఈ భూమిని మాతృభూమిగా భావించాలని అన్నారు. దాని సంపదలను పర్యావరణ సంరక్షించడానికి కట్టుబడి ఉండాలని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే పనులు చేయకూడదని ఇతరులను కూడా ప్రోత్సహించకూడదని అన్నారు. నీరు వాయువు భూమిని కలుషితం చేయకూడదని, చెట్లు నాటి పర్యావరణ సంరక్షణ కృషి చేయాలని కోరారు. రాబోయే తరాలకు సురక్షితమైన పర్యావరణ అందించడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థులచే, ఉపాధ్యాయులచే నేలతల్లి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ రజతోత్సవ సభ కరపత్ర ఆవిష్కరణ.

నడిగూడెం ఏప్రిల్ 22

(తెలంగాణ వాణి ప్రతినిధి)

ఈనెల 27న టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రజతోత్సవ సభ కరపత్ర ఆవిష్కరణ బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ మాట్లాడుతూ వరంగల్ లో ఈ నెల 27న జరిగే రజితోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లేని ఆటకు ఎక్కించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లం శ్రీనివాస్ దాసరి శ్రీనివాస్ మేకల గంగరాజు, దున్న సుధాకర్, గుండు శ్రీను, తంగెళ్ల లింగయ్య మౌలానా, ఎస్కే జలీల్, షేక్ గౌస్, ఉద్యమ నాయకులు దున్న ప్రవీణ్, ఎండి రఫీ, జాకీరు హుస్సేన్, అమరబోయిన సైదారావు,, నక్క సైదులు, దున్న రవి, గుంజా వీరబాబు, నక్క రమేష్, తదితరులు పాల్గొన్నారు

# కుడా చైర్మన్ ను పరామర్శించిన దాస్యం వినయ్ భాస్కర్

తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( ఏప్రిల్ 22 ) :



కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, టీజీప వ్యవ స్థాపకులు మర్రి యాదవ రెడ్డి తల్లి మర్రి వెంకటమ్మ ఈ నెల 12వ తేదీన కాలం చేయగా మంగళవారం రోజున సూర్యపేట జిల్లా తిరుమలగిరి మండలం, వెలిశాల గ్రామం నందు దశదిన ఖర్మ కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి మాజీ ప్రభుత్వ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మర్రి యాదవ రెడ్డి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

## పార్టీ పెద్ద దిక్కును కోల్పోయింది.

నడిగూడెం ఏప్రిల్ 22

(తెలంగాణ వాణి ప్రతినిధి)

సీనియర్ నాయకులు చిట్టెమ్మ సేవలు మరవలేనివి. శాసనసభ్యులురాలు పద్మావతి రెడ్డి. మండల కేంద్రం చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాజీ వార్డ్ మెంబర్ వేపూరి చిట్టెమ్మ సేవలు మరువలేనివని కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మవతి రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కొల్లు కోటయ్య మెమోరియల్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన చిట్టెమ్మ జ్ఞాపకార్థ కూడిక కార్యక్రమంలో పాల్గొని చిట్టెమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీతి నిజాయితీగా నిరంతరం ప్రజల కోసం గ్రామం కోసం అభివృద్ధి కోసం పార్టీ కొరకు చివరి శ్వాస వరకు పరితపించిన వేపూరి చిట్టెమ్మ మృతి పార్టీకి తీరని లోటన్నారు పార్టీ గ్రామంలో పెద్ద దిక్కుని కోల్పోయిందన్నారు. ఆమె కుటుంబానికి పార్టీకి అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి నాయకులు గుండు శ్రీను,దేవబత్తిని రమేష్ ప్రసాద్, దున్న శ్రీనివాస్, బోళ్ల నర్సిరెడ్డి, రామిని విజయ్ వర్ధన్ రెడ్డి, గడ్డం మల్లేష్ యాదవ్,రేపాల పురుషోత్తం,పల్లపు శ్రీను,గుండు లింగరాజు, రియాజ్,సమద్, శ్రీకాంత్,శ్రీరామ్, నాగరాజు,వల్లెపు శీను, గోపాల్,భారీ వెంకన్న,గుంజా మురళి, సైదా, రమేష్, తిరుమలి పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సివిల్ డ్రెస్ లో పోలీసులమంటూ తనిఖీ చేసేవారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ -**

సూర్యాపేట : ఏప్రిల్ 22 (తెలంగాణ వాణి ప్రతినిది)

సాధారణ దుస్తులు ధరించి పోలీసుల పేరు చెప్పి ఎవరైనా వాహనాలు తనిఖీలు చేసిన డబ్బులు వసూలు చేసినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ అన్నారు. పోలీసు సిబ్బంది ఎవరు కూడా సివిల్ డ్రెస్ లో వాహనాలు తనిఖీ చేయరు అన్నారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు కాకి యూనిఫామ్ ధరించి వాహనాలు తనిఖీలు చేస్తారని తెలిపారు. సాధారణ డ్రెస్సులో పోలీసులు అంటూ వాహన తనిఖీలు నిర్వహించిన డబ్బులు విలువైన వస్తువులు అడిగితే వారు పోలీసులు కాదనే విషయాన్ని గ్రహించి వెంటనే ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సివిల్ డ్రెస్ లో ఉన్న వారూ వాహనాలను ఆపిన తనిఖీ నిర్వహించిన అప్రమత్తంగా ఉండాలని వెంటనే వారు మోసగాళ్లని తెలుసుకొని ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీసులు ఎల్లప్పుడూ యూనిఫామ్ ధరించి రోడ్డుపై వాహన తనిఖీలు నిర్వహిస్తుంటారని వారికి సహకరించాలని సూచించారు.

## కానిస్టేబుల్ రాంబాబు భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

కోదాడ: ఏప్రిల్ 22 (తెలంగాణ వాణి ప్రతినిది).

కానిస్టేబుల్ రాంబాబు మృతి బాధాకరమని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.కోదాడ ట్రాఫిక్ కానిస్టేబుల్ నారగాని రాంబాబు మృతుదేహానికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఔరా అనిపించిన హాసిని

హుజూర్ నగర్ ఏప్రిల్ 22 తెలంగాణ వాణి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో విజయం సాధించిన హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధి గోవిందపురంలో నివాసముంటున్న శీలం హాసిని తమ గురువులు తమ తల్లిదండ్రుల వల్ల విజయం సాధించాన ని ఆమె తెలియజేసింది

# కానిస్టేబుల్ రాంబాబు భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళి.



**జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ -**

సూర్యాపేట : ఏప్రిల్ 22 (తెలంగాణ వాణి ప్రతినిది)

కానిస్టేబుల్ రాంబాబు మృతి బాధాకరమని ఎస్పీ నరసింహ ఐపీఎస్ అన్నారు.మునగాల పోలీస్ స్టేషన్ పరిధి ముకుందాపురం వద్ద జాతీయ రహదారి 65 పై రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ రాంబాబు భౌతికకాయానికి ప్రభుత్వ హాస్పిటల్ నందు పూలమాలవేసి పోలీస్ శాఖ తరపున ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్. దహన సంస్కారాల నిమిత్తం కానిస్టేబుల్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. రాంబాబు కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని. ఆ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా పోలీసు శాఖ ద్వారా రావలసిన అన్ని రకాల ఆర్థిక తోడ్పాట్లను ప్రభుత్వ సహాయంతో అందించే కారుణ్య నియామక ఉద్యోగం త్వరగా వచ్చేలా కృషి చేస్తాం అన్నారు.పోలీసు సిబ్బంది విధులు నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలి. విధులలో అలసిపోతే కాస్త విశ్రాంతి తీసుకోవాలని విశ్రాంతి అనంతరం ప్రయాణాలు చేయడం మంచిదని అన్నారు. రాత్రి వేళ సొంత వాహనాలపై ప్రయాణం చేయకపోవడం మంచిది అన్నారు. పోలీసు సిబ్బంది అందరూ సాలరీ బ్యాంక్ అకౌంట్ కు పోలీస్ సాలరీ ప్యాకేజీ తీసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట మునగాల సీఐ రామకృష్ణా రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేశం, పోలీసు సిబ్బంది, మృతుని బంధువులు ఉన్నారు.

## హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్

హుజూర్ నగర్ ఏప్రిల్ 22 తెలంగాణ వాణి



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామంలో మంగళవారం ఒక మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్ళిన చైన్ స్నాచర్. మేళ్ల చెర్వు మండలం ఎర్రగట్టు తండా గ్రామానికి చెందిన మహిళ రోజువారి కూలి పనుల నిమిత్తం కూలీ అడ్డాపైకి రాగా గోపాలపురం గ్రామంలో పని ఉందని నమ్మబలికిన ఒక అపరిచిత వ్యక్తి ఆమెని ద్వి చక్ర వాహనంపై ఎక్కించుకొని గోపాలపురం తీసుకుపోయి మంచినీళ్ల కొరకు టూ వీలర్ ఆపి మంచినీళ్ల బాటిల్ ఆమెకు అందించి ఆమె నీళ్లు తాగుతుండగా ఒక్కసారిగా ఆమె మెడలోని సుమారు తులం బంగారు గొలుసు లాక్కొని వెళ్లినట్టుగా హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేయగా చైన్ స్నాచర్ కొరకు పోలీసులు వెతుకుతున్నట్లు సమాచారం.